@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | గురువారం, 16 నవంబర్ 2023 | పేజీలు: 04



## రాజకీయాలంటే ఆషామాషీ కాదు

### ఆలోచించి ఓటేస్తేనే మంచి పరిపాలన

- కాంగ్రెస్‌తో ధరణికే మోసం వచ్చే ప్రమాదం
- వారినే బంగాళాఖాతంలో విసిరేయండి
- పద్మాదేవేందర్ పనిచేసే ఎమ్మెల్యే..
- మెదక్ ప్రచారంలో సీఎం కెసిఆర్ పిలుపు

**నేటి ఫోకస్ న్యూస్, మెదక్-నవంబర్15:**

రాజకీయాలు అంటే సులభంగా తీసుకోవద్దు.. ఓటును సులభంగా వేయొద్దని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. రాజకీయం అంటే చాలా గంభీరమైన విషయం.. ఇదే మీ సినిమా మ్యాట్నీ షో కాదు. ఎవడో చెప్పిండని ఓటేస్తే ఆ ఓటే మనల్ని కాటేస్తది. అందుకే జాగ్రత్త అని మనవి చేస్తున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయానికి 3గంటల కరెంట్ సరిపోతది. 10 హెచ్‌పీ మోటారు పెట్టుకోవాలని రేవంత్ రెడ్డి అంటుండు. రైతుల వద్ద ఈ మోటార్లు ఉంటాయా ? మన రైతుల వద్ద 3, 5 హెచ్‌పీ మోటార్లు ఉంటాయి. మరి 10 హెచ్‌పీ మోటార్లు మిగతా 2లో..



## జనగామ మట్టిలో పౌరుషం ఉంది

### గడీల పాలనపై తిరగబడ్డ ఘనత ఈ ప్రాంతానికి ఉంది..

- కేసీఆర్‌ను ఓడించడానికి కలసికట్టుగా రావాలి..
- జనగామ సభలో పీసీసీ చీఫ్ రేవంత్ పిలుపు

**నేటి ఫోకస్ న్యూస్, జనగామ-నవంబర్15:**

జనగామ మట్టికి పౌరుషం ఉందని, గడీల పాలనపై తిరగబడ్డ ఘనత దీనిదిని పిసిసి రేవంత్ రెడ్డి అన్నారు. కెసిఆర్‌ను ఓడించడానికి కలసికట్టుగా రావాలని జనగామ సభలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపునిచ్చారు. కేసీఆర్ పంచన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చేరితే ఆయన గౌరవం ఏమైనా మిగిలిందా అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించిన నేత పొన్నాలని అన్నారు. చివరు తిట్టిన కెసిఆర్ పంచన చేరడం ఆయనకేమీ మర్యాదో చెప్పాలన్నారు. బుధవారం జనగామలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడతూ..ఈ జన సందోహాన్ని చూస్తుంటే కాలనాగుల పని మిగతా 2లో..

## అధికారంలోకి రాగానే ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటా..

- రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి
- ప్రజలకు పోడు భూముల పట్టాలు ఎందుకివ్వలేదు
- బోథ్ కాంగ్రెస్ విజయభేరి సభలో రేవంత్‌రెడ్డి

2



## 29, 30 తేదీల్లో స్కూళ్లకు సెలవు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్ 15:**

రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన పోలింగ్ జరగనున్నందున ఆ రోజుతో పాటు ముందు రోజు కూడా ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఇవ్వనున్నారు. మొత్తం 1.06 లక్షల మంది ఉపాధ్యా యుల్లో 80 శాతం మిగతా 2లో..

## 60 ఏళ్లు అధికారంలో ఉండి చేసిందేమీ లేదు

- అమ్మకు అన్నం పెట్టనోడు.. పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా..?
- కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు..
- కథలాపూర్‌లో ఎన్నికల ప్రచార సభలో మంత్రి కేటీఆర్



**నేటి ఫోకస్ న్యూస్, వేములవాడ-నవంబర్15:**

కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి ఏమీ చేయలేదని.. ఇప్పుడు గెలిపిస్తే అది చేస్తం, ఇది చేస్తం అని పార్టీ నేతలు మిగతా 2లో..

## కేసీఆర్ అంటేనే అభివృద్ధికి చిరునామా

- రాష్ట్రమంతా పింక్ వేవ్ వీస్తోంది
- మూడోసారి సీఎంగా కేసీఆర్..
- బోధన్ సభలో ఎమ్మెల్సీ కవిత వెల్లడి

2





## భారీగా పెరిగిన బంగారం ధరలు


వివరాలు 02లో..

## ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణే నెంబర్ వన్



- ఆరున్నర ఏళ్లు మాత్రమే బీఆర్ఎస్ పని చేసింది
- 55 ఏళ్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ ఏం చేసింది?
- సెస్ వాళ్ళను కరెంట్ కోసం బ్రతిమిలాడాం..
- కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోసం పొలాల్లో ప్రతిరాత్రి జాగరనే..
- రాజన్న సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో కేటీఆర్

2



## మూడోసారీ.. ముఖ్యమంత్రి కేసీఆరే..

- కచ్చితంగా చరిత్ర సృష్టిస్తారు..
- రాష్ట్రంలో కరువు గానీ, కర్ఫ్యూలు గానీ లేవు
- సీఎం నేతృత్వంలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ మార్చాం..
- మంత్రి హరీశ్‌రావు

2

నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596

నేటి ఫోకస్ న్యూస్

గురువారం, 16 నవంబర్, 2023

## భారీగా పెరిగిన బంగారం ధరలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్ 15:

హైదరాబాద్ లో బంగారం, వెండి ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 110 పెరిగి రూ. 60, 600 గా నమోదయింది. అదే సమ యంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 100 పెరిగి రూ. 55, 550కి చేరింది. ఇక వెండి ధరలు కూడా భారీగానే పెరుగుదల నమోదు అయ్యాయి. దీంతో కేజీ వెండి రూ. 600 పెరిగి రూ. 76, 000 గా నమోదు అయింది.

## కేసీఆర్ అంటేనే అభివృద్ధికి చిరునామా

నేటి ఫోకస్ న్యూస్, బోధన్-నవంబర్15:

రాష్ట్రమంతా పింక్ వేవ్ కనిపిస్తోందని, మూడో సారి సీఎం కేసీఆర్(అట ఐఅఖీ) అధికారంలోకి వచ్చి దక్షిణాదిన తొలిసారి హాట్రిక్ సాధించి రికార్డు సృష్టిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ప్రజలు గర్వంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ను గెలిపించాలన్న ఆశతో ఉన్నారని పేర్కొన్నారు. బోధన్ ప్రజా ఆశీర్వాద సభలో కవిత పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అంటే అభివృద్ధికి గుర్తు. కేసీఆర్ అంటే ప్రేమకు పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. గులాబీ జెండా ఎత్తి తెలంగాణ ఉద్యమానికి బయలుదేరినప్పుడు ఇదే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. అందరూ పిడికిలి ఎత్తి ఉద్యమం చేస్తున్నప్పుడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బందూక్ పట్టుకొని ప్రజల మీదకి పచ్చిన విషయాన్ని మరిచిపోతారా అని అడిగారు. రైతుబంధును రైతులకు బిచ్చమేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, పెన్షన్లు, బీమా వృథాగా ఇస్తున్నామని కూడా అంటున్నారు. అధికారంలో లేనప్పుడే ఇంత అహంకారంతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రేపు పొరపాటున అధికారంలోకి వస్తే కనీసం ప్రజలను పట్టించుకుంటారా అన్నది ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ అంటే ఆత్మీయత అని, కాంగ్రెస్ పార్టీ అంటే అహంకారం అని తెలిపారు. గ్రామల్లో తెలంగాణ అభివృద్ధిపై చర్చించాలని కోరారు. బోధన్ కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి గతంలో సాగునీటి శాఖ మంత్రిగా పనిచేసినా కూడా ఒక్క చెరువును మరమ్మత్తు చేయలేదని విమర్శించారు.

సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ నిజాం సాగర్ కాలువల ఆధునీకరణకు కృషి చేశారని, ఎన్నో చెరువులను బాగు చేసుకున్నామని, చివరి ఆయకట్టుకు కూడా నీళ్లు పచ్చేలా పని చేసుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు బోధన్‌ను బహుమానంగా ఇద్దామని పిలుపునిచ్చారు.

## ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణే నెంబర్ వన్..

నేటి ఫోకస్ న్యూస్, రాజన్న సిరిసిల్ల-నవంబర్15:

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభలో మంత్రి కేటీఆర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. సంక్రాంతికి గంగి రెద్దులు వచ్చినట్టు కాంగ్రెస్, బీజేపీ వాళ్ళు ఓట్ల కోసం వస్తారన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మాత్రమే పోటీ, వ్యక్తుల మధ్య పోటీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఆరున్నర ఏళ్లు మాత్రమే బీఆర్ఎస్ పని చేసిందని, తెలంగాణ రాక ముందు 55 ఏళ్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ వాళ్ళు ఏం చేశారని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. సెస్ వాళ్ళను కరెంట్ కోసం బ్రతిమిలాడమని, కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోసం పొలాల వద్ద ప్రతి రాత్రి జగరనేనన్నారు మంత్రి కేటీఆర్. అంతేకాకుండా.. 'కాంగ్రెస్‌కి అలాంటి దరిద్రులు మళ్ళ కావాలి. రేవంత్ రెడ్డి అన్నారు 24 గంటల కరెంట్ వద్దు అని. కాంగ్రెస్ వాళ్లకు ఎవుసం పై ఏం తెల్వదు. కరెంట్ కావాలా, కాంగ్రెస్ కావాలా ఆలోచన చేయండి. కాంగ్రెస్ హయాంలో తాగునీరు కోసం ఇబ్బంది పడ్డాం. కరెంట్ వచ్చే, రైతు బంధు, అసరా పెన్సన్ వచ్చే. ఊల్లోల్లు అలుగుడు గులుగుడు ఉంటుంది. బీడీ చుట్టే మహిళలను అనాడు కాంగ్రెస్ వాడు దేకినొడు ఉన్నాడా. కాంగ్రెస్ వాళ్ళు లంగలు. రేవంత్ రెడ్డి ఎప్పుడు జైలుకు పోతాడో తెలియదు. నేను మీ కులపొడిని, మూడు సార్లు ఒడి పోయిన అంటూ ఏడుస్తారు నమ్మవద్దు, భీష్ముడు మంచివాడే కానీ కౌరవులతో ఉంటే ఒడి పోతాడు, ఇక్కడే కూడ గట్లనే ఉంది. అనాడు సర్కార్ దవాఖానా పోలేని వారు, నేడు సర్కార్ దవాఖానా నే పోతం అంటున్నారు. కుక్కలకు కొట్టినట్టి, కాంగ్రెస్ వాళ్ళను ముసలి వారు కొట్టెట్టు ఉన్నారు. చందిర్తి లో గోదావరి నీళ్ళు తెచ్చాం. వరి ధాన్యం ఉత్పత్తి లో తెలంగాణ దేశం లో నెంబర్ వన్. కేసీఆర్ ను మూడవ సారి ముఖ్యమంత్రి చేయాలి. కేసీఆర్ గొంతు నొక్కడానికి కాంగ్రెస్, బీజేపీ పెద్దలు కుట్రలు చేస్తున్నారు, తెలంగాణ గొంతు కేసీఆర్. కులం, ప్రాంతం ఫీలింగ్ చూపించవద్దు.' అని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఎంపీ మాలోతు కవిత ఉదారత

నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్-నవంబర్15:

మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో కవిత ఎప్పుడు ముందే ఉంటారు. తాజాగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. బుధవారం డోర్నకల్ నియోజకవర్గంలో ప్రచారానికి బయలుదేరారు. కాగా, మార్గ మధ్యంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి శనిగపురం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతిని చూసి చూసిన ఎంపీ వెంటనే తన కాన్వాయిని ఆపారు. క్షతగాత్రురాలిని తానే స్వయంగా ఆటోలో ఎక్కించి దవాఖానకు తరలించి తన సేవాగుణాన్ని చాటుకున్నారు. ఎంపీ కవిత చొరవకు అన్ని వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## చెన్నూరుకు రూ.కోట్ల డబ్బు తరలిస్తున్నారు

### - ఈసీకి బాల్క సుమన్ ఫిర్యాదు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్15:

చెన్నూరు ఎమ్మెల్యే బాల్కా సుమన్.. వివేక్ పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ అందరినీ కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఈసీ ప్రతినిధి అబ్ జర్వర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. వివేక్ హైదరాబాద్ నుంచి రామగుండం కు అక్రమంగా డబ్బులు తరలిస్తున్నారని, డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారంటూ బాల్క సుమన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అనంతరం బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సుమన్ వివేక్ పై పలు ఆరోపణలు చేశారు. వివేక్‌పై ఈడీకి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. వివేక్‌కు చెందిన కంపెనీ విజిలెన్స్‌కు రూ. 8 కోట్ల నగదు బదిలీ అయిందని.. వివేక్ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అందరినీ కొనుగోలు చేస్తున్నారంటూ ఆరోపించారు. ఈ నగదు మొత్తం హైదరాబాద్ నుంచి రామగుండం బదిలీ అయిందంటూ తెలిపారు. వివేక్‌కు సంబంధించిన అన్ని సంస్థలు, కంపెనీలపై నిఘా పెట్టాలని తాము ఎన్నికల సంఘాన్ని కోరినట్లు తెలిపారు. తన కుటుంబ సభ్యులకు, పెట్రోల్ బంక్, రైస్ మిల్లులకు, మార్కెట్ వాళ్లకు ఆ డబ్బులను వివేక్ పంపిస్తున్నారంటూ ఆరోపించారు. కరీంనగర్, మంచిర్యాల, మందమర్రి, చెన్నూరులో వ్యాపారులకూ కాంగ్రెస్ అభ్యర్థి డబ్బులు పంపిస్తున్నారని.. వివేక్ కొడుకు, బిడ్డ, అల్లుడు, విశాఖ సంస్థల సిబ్బంది చెన్నూరులో వివేక్ కోసం పని చేస్తున్నారంటూ సుమన్ ఆరోపించారు. చొక్కాలు మార్చినంత సులభంగా ఆయన పార్టీలు మారుస్తున్నారని, అలాంటి వివేక్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ధన రాజకీయాలు చేసే వివేక్ వంటి వారు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని.. ఎన్నికల్లో కోట్ల రూపాయలు వెదజల్లి తనను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. చెన్నూరు అభివృద్ధిపై తాను ఎక్కడైనా చర్చకు సిద్ధమని స్పష్టంచేశారు.

# రాజకీయాలంటే ఆషామాషీ కాదు

(మొదటి పేజీ తరువాయి..)

పెట్టాలంటే.. మన వద్ద 30 లక్షల పంపు సెట్లు ఉన్నాయి. 30 లక్షల పంపు సెట్లకు 10 హెచ్‌పీ మోటార్లు కొనాలంటే ఎవడు డబ్బులివ్వాలి..? అని కేసీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తామని అంటున్నరు. రైతుబంధు విడుదలైతే టింగ్ టింగ్ మని సెల్‌ఫోన్ మోగుతది. మీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయి. ఏ ఆఫీసు తిరగకుండా, లంచం ఇవ్వకుండా డబ్బులు వస్తున్నాయి. రైతుబీమా కూడా అదే తరహాలో వస్తుంది. ధాన్యం కొనుగోలు చేశాక నాలుగైదు రోజుల్లో డబ్బు పడుతుంది. ధరణి బంగాళాఖాతంలో వేస్తే ఈ డబ్బులు ఎలా వస్తాయి. మీ ఓటుతోనే మీ వేలితోనే మీ కన్ను పొడిపించాలని చూస్తుంది కాంగ్రెస్ పార్టీ. ధరణి తీసేస్తే చాలా ప్రమాదాలు వస్తాయి. లంచాలు, దళారీలు, పైరవీకారుల రాజ్యం వస్తది. కాంగ్రెస్ పార్టీ అనాలోచితంగా, అవగాహన లేకుండా మాట్లాడుతోంది. ధరణి ఎత్తేస్తాం, 3 గంటల కరెంట్ ఇస్తాం.. ఇది మా పాలసీ అని చెబుతున్నారని కేసీఆర్ తెలిపారు. డీకే శివకుమార్ కర్ణాటక నుంచి వచ్చి మా రాష్ట్రంలో మేం 5 గంటల కరెంట్ ఇస్తున్నాం అని చెబుతుండు. అరే సన్నాసి మా దగ్గర 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పిన. ఐదు గంటలు ఇచ్చేటోడు వచ్చి 24 గంటలు ఇచ్చేకాడ వచ్చి చెబుతుండ్రు. ఇది కాంగ్రెస్ విధానం. అదే కర్ణాటకలో



20 గంటల కరెంట్ ఇస్తమని చెప్పారు. కర్ణాటక రైతులు వచ్చి గొడగొడ ఏడుస్తుండ్రు. దొంగ కాంగ్రెస్‌ను నమ్మి మోసపోకండి.. మా బతుకు పోయిందని అంటున్నారు కర్ణాటక రైతులు. కాబట్టి ఎవడో చెప్పిండని ఓటేస్తే ఆ ఓటే మనల్ని కాటేస్తది అని కేసీఆర్ తెలిపారు. ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి నేతృత్వంలో మెదక్ నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. రామాయంపేటకు ఆర్డీవో ఆఫీసు, డిగ్రీ కాలేజీ వచ్చింది.. అది పద్మా దేవేందర్ రెడ్డి పవర్ అని కేసీఆర్ అన్నారు. మెదక్ జిల్లాలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. రామాయంపేట ప్రజలు.. పద్మా దేవేందర్ రెడ్డి పవర్ ఏందో చూశారు కాదా..? ఆర్డీవో ఆఫీసు వచ్చిందా..? హరీశ్‌రావు ప్రారంభించిండా..? డిగ్రీ కాలేజీ వచ్చిందా..? ఇవన్నీ వచ్చాయి.. పద్మాదేవేందర్ రెడ్డి నా బిడ్డ అని ఉట్టిగా చెప్పలేదు. ఆమె అనుకుంటే పనులు ఎలా అవుతున్నాయో మీరు చూస్తున్నారు. హెలికాప్టర్‌లో వస్తూ మంజీరా నది చూశాను. నీళ్లతో నిండుగా కనబడుతుంది. గతంలో మంజీరాను ఎండబెట్టింది కాంగ్రెస్ పార్టీ. కాల్వల్లో చెట్లు, గడ్డి మొలిచి ఉండే. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నీళ్లు పారుతున్నాయి. పద్మా చొరవ తీసుకోవడంతో, బ్రహ్మాండంగా బాగు చేసుకున్నాం. ఘణపురం ఆయకట్టు కింద 40 వేల ఎకరాలు పండుతుంది. మీ నెత్తిమీదనే కుండలాగా మల్లన్నసాగర్ ఉంది. మెదక్ హైట్‌లో ఉంది కాబట్టి సంపూర్ణంగా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత నాది. ఇప్పటికే చాలా ప్రాంతాలకు నీళ్లు వచ్చాయి. రాని ఏరియాకు నీళ్లు తెచ్చి ఇస్తా. నర్సాపూర్ కాల్వలు తవ్వుతున్నారు. అవి పూర్తవుతాయి. ఉన్న తెలంగాణను ఊడగొట్టి 58 ఏండ్లు మన గోసపోసుకుని, ఉద్యమాలు చేస్తే, మన పిల్లల్ని కాల్చి చంపి, రాచిచంపాన పెట్టిన కాంగ్రెస్ కొత్త రూపంతో మళ్లీ వస్తుంది. మోసపోతే మళ్లీ గోసపడుతాం అని కేసీఆర్ అన్నారు. పొద్దున్నుంచి రాత్రి వరకు మీ మధ్యలో ఉండే పద్మ గెలిస్తే.. మీ కోసం పని చేస్తుంది. రింగ్ రోడ్డు, ఇంజినీరింగ్ కాలేజీ ఆటోమేటిక్‌గా నడుచుకుంటూ వస్తయి. ఆ అవకాశం పొగొట్టుకుంటే చాలా ప్రమాదం అయితది. మళ్లీ తెలంగాణ ఇబ్బందుల పాలవుతది. సంపద పెంచుకుంటూ ప్రజలకు పంచుకుంటూ ముందుకు పోతుంది బీఆర్ఎస్ పార్టీ. సంపద పెంచలేదు.. మనల్ని సర్వనాశనం చేశారు కాంగ్రెస్ పార్టీ

నాయకులు. మళ్లా ఇప్పుడు వచ్చి తమాషాలు చెబుతున్నారు. పద్మా దేవేందర్ రెడ్డికి, ఆ కాంగ్రెస్‌ల నిలవడ్డానికి ఏమన్నా పోలిక ఉందా..? ఏదో దిష్టిబొమ్మను తీసుకొచ్చి పద్మ ఎదురుగా పెడితే.. ఆయన గెలవాలి.. మనం ఓడిపోవాల్నా..? పద్మా గెలవాలి. వంద శాతం గెలిపించండి.. మీ తరపున ఆమె కోరిన కోరికలను తీర్చే బాధ్యత నాది అని కేసీఆర్ హామీ ఇచ్చారు.

# జనగామ మట్టిలో పౌరుషం ఉంది

(మొదటి పేజీ తరువాయి..)

పట్టడానికి పుట్టలోనుంచి చీమలు బయటకు వచ్చినట్లుంది. జనగామలో పల్లా రాజేశ్వరరెడ్డిని ఓడించి బొంద పెట్టడానికి వచ్చిన మీకు అభినందనలు. పొన్నాల లేదని ఇక్కడ ఇబ్బంది జరుగుతదేమో అనుకున్నా...కానీ మిమ్మల్ని చూశాక నాకు ధైర్యం వచ్చింది. కన్నతల్లి లాంటి పార్టీని, కార్యకర్తలను మోసం చేసినవారికి బండకేసి కొడతామని నిరూపించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి గురించి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అర్ధనగ్న ప్రదర్శన చేసి చెప్పిండు. వీళ్లిద్దరి బాగోతం గడీలో ఉన్న దొరకు తెలుసని రేవంత్‌రెడ్డి ఎద్దేవ చేశారు. ఈ ప్రాంతంలో మట్టికి ఒక పౌరుషం ఉంది. దొరల రాజ్యంపై పోరాటం చేసి ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర ఈ ప్రాంతానిది. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను మోసం చేసి పొన్నాల శత్రువు పంచన చేరాడు. అమెరికాలో మాట్లాడుకుని కేసీఆర్ పంచన చేరాడు. జనగామ ప్రజలు లక్ష కోట్లు దోచుకున్న దొంగ వైపు ఉంటారో ధర్మం వైపు ఉంటారో తేల్చుకోండి. ప్రజా ప్రభుత్వంలో పేదలను ఆదుకునేందుకు సోనియమ్మ ఆరు గ్యారంటీలను ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మాహిళలకు ప్రతీ నెల రూ. 2500, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ. 15వేలు, రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ. 12వేలు, ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి రూ. 5లక్షలు ఆర్థికసాయం అందజేస్తాం. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రగతి భవన్ లోకి కాంట్రాక్టర్లకు తప్ప ఎవరికీ ప్రవేశం లేదు. ప్రజలకు ప్రవేశం లేని ప్రగతి భవన్ ఉంటే ఏంది లేకుంటే ఏంది? కేసీఆర్ ఉంటే మీకు వచ్చే పెన్షన్ రూ. 2వేలు.. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడగొడితే రూ. 4వేలు వస్తాయి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేయూత పథకం ద్వారా నెలకు రూ. 4వేలు పెన్షన్ అందిస్తామని రేవంత్‌రెడ్డి అన్నారు. జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు.

### అధికారంలోకి రాగానే ఆదిలాబాద్‌ను

# దత్తత తీసుకుంటా..

- రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి
- ప్రజలకు పోడు భూముల పట్టాలు ఎందుకివ్వలేదు
- బోథ్ కాంగ్రెస్ విజయభేరి సభలో రేవంత్‌రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, బోథ్-నవంబర్15:

కేసీఆర్ అవినీతికి మేడిగడ్డ బలైపోయిందని.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్.. సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో దొరల పాలన పోయి.. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివాసీలు, లాంబాడాలు కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లలాంటివారని.. రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బోథ్‌లో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. కేసీఆర్ వల్ల బోథ్‌కు నీళ్లు రాలేదని దుయ్యబట్టారు. బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి రాగానే ఆదిలాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని.. జిల్లాను దత్తత తీసుకుంటానని రేవంత్ హామీ ఇచ్చారు. తెలంగాణలో 12 అసెంబ్లీ స్థానాల్లో 6 లాంబాడాలకు, 6 ఆదివాసీలకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందన్నారు. బలరాం నాయక్ పెద్ద మనసుతో ఆదివాసీ బిడ్డకోసం ఇల్లందు సీటు వదులుకుండని.. పదవి కంటే ప్రజలకు మేలు జరగడం ముఖ్యమని ఆయన తన ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేశారన్నారు. ఓటు చీలిపోకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇక్కడి ప్రజలకు పోడు భూములకు పట్టాలు ఎందుకివ్వలేదని అడిగారు. తండాలను పంచాయితీలు చేశామని చెప్పుకునే కేసీఆర్.. ఇంతవరకు ఎన్ని పంచాయతీలకు భవనాలు కట్టించారన్నారు. గ్రామ సర్పంచులకు వేల కోట్ల బకాయిలు ఇవ్వక ప్రభుత్వం వారిని ఆత్మహత్యలకు ఉసిగొల్పిందని మండిపడ్డారు. కేసీఆర్ తన మేధస్సును రంగరించి కాళేశ్వరం కట్టిన అని చెప్తుండు.. కానీ మేడిగడ్డ కట్టిన మూడేళ్లలో కుంగిపోయింది.. అన్నారం పగిలిపోయిందని విమర్శించారు. బోథ్‌కు నీళ్లు రాకపోవడానికి ఈ దద్దమ్మ సీఎం కేసీఆరే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి కుప్టీ ప్రాజెక్టు పూర్తి కావాలంటే.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. బోథ్‌కు డిగ్రీ కాలేజీ రావాలంటే ఈ గడ్డపై కాంగ్రెస్ గెలవాలని పేర్కొన్నారు. ఒక్కసారి ఈ బోథ్ గడ్డపై కాంగ్రెస్‌ను గెలిపించాలని.. డిసెంబర్ 31 లోపు బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేసే జిమ్మేదారి తనదని హామీ ఇచ్చారు. కుప్టీ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి ప్రారంభోత్సవానికి వస్తానని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట అడవుల వరకు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో దొరలపాలన పోవాలి.. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అప్పుడే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర సాధనలో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను కేసీఆర్ పరామర్శించలేదని రేవంత్ మండిపడ్డారు. పార్టీ నష్టపోతుందని తెలిసినా.. సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారన్నారు. మాట తప్పని మడమ తిప్పని నాయకురాలు సోనియమ్మని.. ఆమె ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో.. కేసీఆర్‌కు వెన్నులో వణుకు పుట్టిందని దుయ్యబట్టారు. కేసీఆర్ వల్ల బోథ్‌కు నీళ్లు రాలేదు. రాష్ట్రంలో దొరల పాలన పోయి.. ఇందిరమ్మ రాజ్యం రావాలి. అధికారంలోకి రాగానే ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుని.. అభివృద్ధి పథంలోకి నడిపిస్తాను. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు హామీలను అమలు చేసి తీరుతామని అన్నారు.

# 60 ఏళ్లు అధికారంలో ఉండి చేసిందేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి..)

కోతలు కోస్తున్నరని మంత్రి కేటీఆర్ విమర్శించారు. వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ మాటలు నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి లేదని, అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా..? అని మంత్రి ప్రశ్నించారు. '2014కు ముందు తెలంగాణల కరెంటు గోస ఎట్లుండె. ఎవరన్న చచ్చిపోతే స్నానాల కోసం ఒక్క అరగంట కరెంటు ఇయ్యమని బతిమాలేటోళ్లు. రాత్రిపూట కరెంటు వచ్చేది. పొలాలకు నీళ్లు పెడుతందుకు రైతులు అర్ధరాత్రి బావుల కాడికిపొయి పాములు కరిచి, తేళ్లు కరిచి చచ్చిపోయిండ్రు. దినమంత పనిచేసి కాసేపు పండుకుందామంటే కరెంటు లేక ఇంట్లె పంక తిరగకపోయేది. కరెంటు లేక ఇంత అస్తవ్యస్తమైన జీవితం ఉండేది. ఇప్పుడు ఆ అవస్తలు అన్నీ తీరిపోయినయ్. కాంగ్రెసోడు 60 ఏండ్లు చేయని పని, మేం ఆరున్నర ఏండ్లళ్ల చేసినం. దయచేసి మీరంతా బాగా ఆలోచించండి. ఆలోచింది ఓటేయండి' అని మంత్రి ఓటర్లను కోరారు. 'ఎండకాలం వస్తే ఊర్లల్ల తాగునీళ్లకు అవస్తలు ఉండె. ప్రజాప్రతినిధులు ఊర్లల్లకు పోతందుకు బయపడేటోళ్లు. ఊర్లెకు పోతే మహిళలు బిందెలు పట్టుకుని ఏడ అడ్డం తిరుగుతరో అని గుబులు పడేటోళ్లు.. ఇప్పుడా పరిస్థితి ఉందా..? కేసీఆర్ సీఎం అయినంక ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నయ్. ఇవన్నీ మీరు ఆలోచన చేయాలె. ఇంత అభివృద్ధి చేసినా కాంగ్రెసోడు, బీజేపోడు తప్పుడు కూతలు కూస్తుండ్రు. వాళ్ల మాటలు నమ్మి మోసపోకండి. బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలో ఉందిగా.. ఈసారి కాంగ్రెస్‌కు ఇద్దాం అని ఆడొగడు, ఈడొగడు అంటున్నరట. నిన్న అన్నం తిన్నమని, ఇయ్యాల తినమా..? మంచి చేసెటోళ్లను మళ్లమళ్ల గెలిపిస్తే తప్పేంది..? అయినా గతంలో 11 సార్లు అధికారంల ఉండి ఏం చేయని కాంగ్రెసోడు ఇప్పుడు చేస్త అంటే ఎట్ల నమ్ముతరు..?' అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. 'కాంగ్రెసోళ్లు ఏం చెప్తున్నరు..? మూడు గంటల కరెంటు చాలు రైతులకు అని కుళ్లా మాట్లాడుతున్నరు. ఏకంగా పీసీసీ అధ్యక్షుడే ఈ మాట అంటున్నడు. 10 హెచ్‌పీ మోటార్లు పెడితే పొలాలు అయ్యే పారుతయ్ అని చెప్తున్నడు. ఇట్లాంటి కాంగ్రెసోళ్లను మళ్లా గెలిపిస్తరా..? మళ్లా ఎనకటి రోజులు తెచ్చుకుంటరా..? 60 ఏండ్లు అధికారంల ఉండి ఏం జేయని సన్నాసోడు ఇప్పుడు చేస్తడా..? చేస్త అంటే నమ్ముదామా..? అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా..?' అని మంత్రి ఓటర్లను ఆలోచింపజేశారు.

# 29, 30 తేదీల్లో స్కూళ్లకు సెలవు

(మొదటి పేజీ తరువాయి..)

మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారు. పోలింగ్ కేంద్రాలు గా ఉండే ప్రభుత్వ పాఠ శాలలకు సిబ్బంది ముందురోజు మధ్యాహ్నం నుంచే చేరుకుంటారు. ఈనె ల 29వ తేదీ ఉదయం 7 గంటలలోపే ఈవీఎంలను తీసుకునేందుకు ఉపాధ్యాయులు రిపోర్ట్ చేయా ల్సి ఉంటుంది. అందువల్ల ఈ నెల 29, 30 తేదీల్లో బడులకు సెలవులని విద్యాశాఖ వర్గాలు చెబుతు న్నాయి. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సూచన మేరకు అధికారికంగా ప్రకటించనున్నారు. పోలిం గ్ పూర్తయ్యి ఈవీఎంల ను తీసుకొని ఆయా కేంద్రాలకు వెళ్లి సమర్పించి వచ్చే సరికి అర్ధరాత్రి దా టుతుందని, అందువల్ల విధుల్లో పాల్గొన్న వారికి డిసెంబరు 1వ తేదీ కూడా సెలవు ఇవ్వాలని రాష్ట్ర గెజిటెడ్ ప్రధానో పా ధ్యాయుల సంఘం అధ్యక్షుడు రాజభాను చంద్రప్రకాశ్, తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసి యేషన్ (టీఎంఎస్‌టీఏ) రాష్ట్ర అధ్యక్షుడు భూతం యాకమల్లు ఎన్నికల సంఘాన్ని కోరారు.

# మూడోసారీ.. ముఖ్యమంత్రి కేసీఆరే..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్15:

దక్షిణ భారతదేశంలో ఇంతవరకు ఎవరు కూడా ఒక రాష్ట్రానికి వరుసగా మూడోసారి సీఎం కాలేదని, కానీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి మూడోసారి సీఎం అయ్యి చరిత్ర సృష్టిస్తారని మంత్రి హరీశ్‌రావు ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో కరువుగానీ, కర్ఫ్యూలుగానీ లేవని, కాబట్టి ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించబోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం నేతృత్వంలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ మార్చామని చెప్పారు. నగరానికి గ్రీన్ సిటీ అంతర్జాతీయ అవార్డును కూడా సాధించామని గుర్తుచేశారు. ప్రతిపక్షాలకు ఒక అజెండా లేదని మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్ నేతలను అసభ్య పదజాలంలో దూషిస్తున్నారని, అది సభ్యత కాదని మంత్రి హితవుపలికారు. ప్రతిపక్ష నేతలకు ప్రజలు పోలింగ్ బూత్‌లలో బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ బిడ్డ కేసీఆర్‌ను ఓడించడానికి రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలకు రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను కాపీ కొట్టిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి గతంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చని చరిత్ర ఉన్నదని విమర్శించారు. రాష్ట్ర సంపద బాగా పెరిగిందని, అప్పులలో తెలంగాణ రాష్ట్రం కింద నుంచి ఐదో రాష్ట్రంగా ఉన్నదని మంత్రి తెలిపారు. రాష్ట్ర సంపదను ఇంకా పెంచుతామని, ప్రజలకు పంచుతామని మంత్రి చెప్పారు. హైదరాబాద్‌లో మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. కర్ణాటకలో ఇచ్చిన ఐదు హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని మంత్రి ఆరోపించారు. అక్కడ వాళ్లు చెప్పుకుంటున్న 5 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని, కేవలం 2 గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో ప్రాంతీయ పార్టీలదే హవా కొనసాగుతుందని మంత్రి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 30 శాతం ప్రసవాలు మాత్రమే జరిగేవని, ఇప్పుడు 76 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. మన ఊరు-మన బడి పథకంలో రాష్ట్రంలోని పాఠశాలల రూపురేఖలే మార్చేశామని మంత్రి తెలిపారు. వెయ్యికి పైగా గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.

# కాంగ్రెస్సే తెలంగాణకు శత్రువు

- ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాలేదు
- పంచాయితీలు, ఝూటా వాగ్దానాలు, ఆరోపణలు, అభాండాలు.. ఒక పిచ్చిపిచ్చిగా గడబిడి
- ఏయే దేశాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియ పరిణితి.. చెందిందో ఆ దేశాలు అభివృద్ధిలో
- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

నేటి ఫోకస్ న్యూస్, బోధన్-నవంబర్15:

నాటి నుంచి నేటి దాకా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే అని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. బోధన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మూడోసారి అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తున్నాం. ఈ దేశంలో ఇంకా కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాలేదు. ఇంకా కూడా కులం, మతం పేరిట కొట్లాటలు, పంచాయితీలు, ఝూటా వాగ్దా నాలు, ఆరోపణలు, అభాండాలు.. ఒక పిచ్చిపిచ్చిగా గడబిడి జరుగుతుంది. దీనికి కారణం ఏంటంటే ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాకపో వడం. ఏయే దేశాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియ పరిణితి చెందిందో ఆ దేశాలు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నాయి. మనం కూడా అలా బాగు పడాల్సిన అవసరం ఉంది అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రతి ఎన్నికలో ప్రతి పార్టీకో మనిషి నిలబడుతారు. బీఆర్ఎస్ తరపున షకీల్ బాయ్ నిలబడ్డాడు. కాంగ్రెస్ తరపున ఒకాయన నిలబడ్డాడు. బీజేపీకి కూడా ఒకరు ఉంటారు. ఇండిపెండెంట్ ఒకరిద్దరు ఉండొచ్చు. ఈ అభ్యర్థుల గురించి ఆలోచన చేయాలి. మంచి చెడ్డవారు ఎవరు అని ఆలోచన చేయాలి. అభ్యర్థుల వెనుక ఉండే పార్టీల గురించి ఆలోచన చేయాలి. ఇక్కడ ఏ ఎమ్మెల్యే గెలిస్తే అక్కడ ఆ గవర్నమెంట్ ఏర్పడతుంది. మంచి గవర్నమెంట్ రాకపోతే ఐదేండ్లు ఏం చేయలేం. లేనిపోని ఇబ్బందులు వస్తాయి. ఏ పార్టీకి అధికారం ఇస్తే ప్రజల గురించి ఆలోచించారని ఆలోచించి ఓటేయాలి. ప్రజలు గెలవనంత వరకు దేశం అనుకున్నంత ముందుకు పోదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల హక్కులు, నీళ్ళు, నిధుల కోసం.



కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు అధికారంలో ఉంది. మరి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో, 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో ఆలోచించాలి. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందేవరు..? తెలంగాణ మనది మనకు ఉండే. మంచి పంటలతోని, నిజాం రాజులు, కాకతీయ రాజులు కట్టించిన ప్రాజెక్టులు, చెరువులతో చాలా బాగుండే. తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఏపీలో కలిపితే ఆ చిన్న తప్పుకు 58 ఏండ్లు కొట్లాడాల్సి వచ్చింది. 1969లో 400 మందిని కాల్చేశారు. నేను ఉద్యమం మొదలుపెడితే మీరంతా కలిసివచ్చారు. బోధన్‌లో నెలల తరబడి నిరాహార దీక్షలు జరిగాయి అని కేసీఆర్ గుర్తు చేశారు. దుర్మార్గమైన కాంగ్రెస్ నాటి నుంచి నేటి దాకా తెలంగాణకు శత్రువే. 2004లో పొత్తు పెట్టుకుంటామని వచ్చారు. తెలంగాణ ఇస్తారని నమ్మి పొత్తు పెట్టుకున్నాం. 2004లో గెలిస్తే 2005, 2006లో తెలంగాణ ఇవ్వలేదు. 15 ఏండ్లు ఏడిపించారు. మోసం చేసే ప్రతయ్నం చేశారు. బీఆర్ఎస్ పార్టీని చీల్చి ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేశారు. ఉద్యమాన్ని మొత్తం ఆగం పట్టించి మరోసారి ద్రోహం చేసే పరిస్థితి చేశారు. 15 ఏండ్లు ఏడిపించి, వందల మందిని పొట్టను పెట్టుకుని తెలంగాణ ఇచ్చారు. పదేండ్ల నుంచి బీఆర్ఎస్ ఏం చేస్తుందో మీరు చూస్తున్నారు. నిజాం సాగర్ నిజాం రాజు కట్టిన ప్రాజెక్టు ఇది. 1934లో మొదలు పెట్టి కట్టారు. బాన్సువాడ, బోధన్, ఆర్మూర్ వరకు నీళ్లు పారి డిచ్‌పల్లి వరకు సస్యశ్యామలంగా ఉండే. తెలంగాణ రాష్ట్రంలో నంబర్ వన్ జిల్లా ఏందంటే లక్ష్మి ఉండే జిల్లా నిజామాబాద్ అని పేరుండే. నిజంగానే లక్ష్మి దేవి ఉండే. కానీ సమైక్య రాష్ట్రంలో మాయమైంది. నిజాంసాగర్‌ను ఎండబెట్టి.. మీద కట్టిన సింగూరు ప్రాజెక్టును హైదరా బాద్‌కు గంపగుత్తగా మంచి నీళ్ల కోసం ఇచ్చి పంటలు ఎండబెట్టారు. రైతులు బాధపడ్డారు. మీరు ప్రత్యక్షంగా అనుభవించారు. సింగూరు నుంచి నీళ్లు రావాలని నిజామాబాద్ కలెక్టరేట్‌లో ధర్నాలు చేసిన పరిస్థితి చూశామని కేసీఆర్ తెలిపారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత నిజాంసాగర్‌కు పూర్వ వైభవం వచ్చింది. పాత నిజాంసాగర్ ఎట్లుండనే ఇప్పుడు సాగర్ అలా తయా రైంది. నిజాం సాగర్ 365 రోజులు నిండే ఉంటది. మీ పంటలకు ఎటు వండి డోఖా ఉండదు. దాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుకు లింక్ చేసుకున్నాం. సింగూరు నీళ్లను హైదరాబాద్‌కు బంద్ చేసినం. హైదరాబాద్‌కు గోదావరి నుంచి నీళ్లు తెచ్చాం. కాళేశ్వరం జలాలు మల్లన్న సాగర్ జలాలు మీకు వస్తాయి. పాత నిజామాబాద్ ఎలా కళకళలాడిందో మళ్లా అట్లనే ఉంటుంది. 58 ఏండ్ల తర్వాత బీఆర్ఎస్ సాధించిన విజయం ఇది అని కేసీఆర్ తెలిపారు.

# ఓటర్లకు నకిలీ మద్యం..

## ప్రజల ప్రాణాలతో చెలగాటం

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 15)

అసెంబ్లీ ఎన్నికల వేళ నకిలీ మద్యం కలవరపె డుతోంది. ప్రచారంలో పాల్గొనే జనానికి, ఓట ర్లకు ఈ నకిలీ మద్యాన్ని అంటగడుతున్నట్లు తెలి సింది. ఫ్రీగా వస్తుందని ఇలాంటి లిక్కర్ తాగితే ప్రాణాలకే ముప్పని డాక్టర్లు హెచ్చరి స్తున్నారు. ఎన్నికల్లో ఓట ర్లను మభ్యపెట్టేందుకు లీడర్లు లిక్కర్?ను సప్లై చేస్తుంటారు. క్యాంపెయిన్ లో కార్యకర్తలకు, తిరిగే జనానికి బిర్యానీ ప్యాకెట్ల‌తో పాటు లిక్కర్ బాటిళ్లు ఇస్తుంటారు. అయితే వాటిని ఎక్కడి నుంచి తీసు కువచ్చారు... అది ఒరిజినలా..నకిలీనా.. అనేది ఎవరికీ తెలియడం లేదు. డిమాండ్ ను దృష్టిలో పె ట్టుకుని అక్ర మార్కులు నకిలీ లిక్కర్ ను మార్కెట్ లోకి విచ్చల విడిగా విడుదల చేస్తున్నారు. ఎన్నికల ప్రచా రంలో పాల్గొనే వాళ్లకు, ఓటర్లకు గుట్టుచప్పుడు కాకుండా ఈ మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. మునుగోడు బైపోల్ సమయంలోనూ మద్యం ఏరులై పారింది. అప్పుడు కూడా నకిలీ లిక్కర్ సప్లయ్ అయినట్లు కొందరు అధికార పార్టీ లీడర్లే వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లోనూ నకిలీ లిక్కర్ పై కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క సంచలన కామెంట్స్ చేశారు. అధికార పార్టీ లీడర్లు నకిలీ లిక్కర్?ను సరఫరా చేస్తున్నారని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆమె మండిపడ్డారు. న్నికల్లో మద్యం సరఫరా చేసేందుకు అడ్డాలు పెట్టుకుని మరీ నకిలీ లిక్కర్ ను అక్రమార్కులు తయారు చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా పేదలు, మధ్యతరగతి వాళ్లు తాగే రూ.వెయ్యి లోపు ధర ఉన్న మద్యం బ్రాండ్లే ఎక్కువగా కల్తీ చేస్తున్నారు. వాటిని పలురకాల బ్రాండ్ల తో అమ్ముతున్నారు. తనిఖీల్లో భాగంగా ఈసీ ఇప్పటి వరకు లక్షా 10 వేల లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసింది. ఇందులో 30 శాతం వరకు నకిలీ బ్రాండ్ లిక్కరేనని అధికారులు గుర్తిం చినట్లు తెలిసింది. సింగరేణిలోని గోదావరిఖని, మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో.. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ, కరీంనగర్ జిల్లా ల్లోని కొన్ని ప్రాంతాల్లో నకిలీ మద్యం తయా రవుతున్నట్లు ఎక్సైజ్ వర్గాలు అంటున్నాయి. నకిలీ మద్యం తయారు చేస్తున్న కొన్ని ముఠాలు.. తక్కువ ధరకే వాటిని సరఫరా చేస్తున్నాయి. గ్రామాల్లో లీడర్లను, వారి అనుచరులను సంప్ర దించి వారికి కొంత కమీషన్ ఇచ్చి, పెద్ద మొత్తంలో నకిలీ లిక్కర్ ను అంటగట్టి సొమ్ము చేసు కుంటున్నాయి. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల



సీజన్ కావడంతో పార్టీలు, అభ్యర్థులు ఇంటింటి ప్రచా రం సాగిస్తున్నారు. కార్నర్ మీటింగ్ లు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. వీటికి జనసమీకరణ చేయడం తో పాటు రోజువారీగా కార్యకర్తలను తమ వెంట తిప్పుకుంటున్నారు. అడ్డా కూలీలు, సీజన్ పని లేకుండా ఉన్నోళ్లు ఎలక్షన్ క్యాంపె యిన్‌కు జోరుగా వెళ్తున్నారు. వీరికి బిర్యానీ ప్యాకెట్ల తోపాటు లిక్కర్ ను లీడర్లు సమకూ రుస్తున్నారు. ఇల లిక్కర్ కు ఎక్కువగా డిమాండ్ ఉండటంతో అక్రమా ర్కులు తాము తయారు చేసిన నకిలీ మద్యాన్ని చోటామోటా లీడర్ల ద్వారా జనంలోకి వదులు తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా 70 శాతం కల్తీ బాటిళ్లు, 30 శాతం ఒరిజినల్ బ్రాండ్లతో కలిపి అన్నీ ఒరిజినల్ అని నమ్మేలా సరఫరా చేస్తున్నారు. తక్కువ ధరకే వస్తుండటంతో పార్టీలు, అభ్యర్థులు కూడా ఇవేమీ ఆలోచించకుండా ఓకే చెప్తున్నారు. రాష్ట్రంలో ప్రతి రోజు సగటున దాదా పు రూ. 100 కోట్ల లిక్కర్ అమ్మకాలు జరుగుతుంటాయి. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందు రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం వివిధ రకాలుగా లిక్కర్ సేల్స్ పెంచే ప్రయత్నం చేసింది. చెక్కులు తీసుకుని కూడా వైన్స్ కు లిక్కర్ సప్లయ్ పెంచింది. దీంతో ఆదాయం డబుల్ అయింది. చాలా మంది వైన్స్ ఓనర్లు ఎన్నికల కోసం పెద్ద మొత్తంలో లిక్కర్ ను ముందస్తుగా డంప్ చేసుకున్నారు. ఇప్పుడు కొందరు ఆ సీసాల్లో సగం లిక్కర్ ఖాళీ చేసి.. ఇంకో సగంలో లిక్కర్ కలర్ వచ్చేలా వివిధ రకాల కెమికల్స్ ను, చీప్ లిక్కర్ ను కలిపి అమ్ముతున్నారు. అలాగే, రెక్టిఫైడ్ స్పిరిట్‌తో కూడా నకిలీ మ ద్యం తయారు చేస్తున్నారు. పలురకాల బ్రాండ్లకు చెందిన మూతలు, లేబుళ్లను కొనుగో లు చేసి, పాత సీసాల్లో రెక్టిఫైడ్ స్పిరిట్‌ను నింపి, వాటిలో మద్యం రంగు వచ్చే విధంగా క్యారామా ల్ లిక్విడ్‌ను కలిపి ప్యాక్ చేస్తున్నారు. వీటిని ఎక్కువగా బెల్టుషాపులకు సరఫరా చేస్తున్నట్లు సమా చారం. ఇలా నెల రోజుల వ్యవధిలోనే నకిలీ మద్యం దందా వందల కోట్ల రూపాయల్లో నడిచినట్లు ఎక్సైజ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## మధుయాష్కీ నివాసంలో అర్ధరాత్రి ఐటీ సోదాలు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 15)



తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారం జోరందుకుంటోంది. ప్రధాన పార్టీలన్నీ ప్రచారంలో పూర్తిగా నిమగ్నమయ్యాయి. ఓవైపు అభ్యర్థులు ప్రచారంలో తీరిక లేకుండా ఉంటే.. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థుల ఇళ్లలో పోలీసులు, ఐటీ సోదాలు కలకలం రేపుతు న్నాయి. ఇటీవలే తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి ఇళ్లలో ఐటీ సోదాలు జరిగిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుంజుకుంటోందన్న కారణంతోనే అధికార బీఆర్ఎస్.. దాని మిత్ర పార్టీ బీజేపీలు కలిసి కాంగ్రెస్ నేతల ఇళ్లలో ఐటీ దాడులు చేయిస్తున్నారని పొంగులేటి ఆరోపించా రు. ఇది మరవకముందే తాజాగా ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ నివాసంలో మంగళవా రం అర్ధరాత్రి సోదాలు చేసేందుకు పోలీసులు వెళ్లారు. డయల్ 100కు ఫిర్యాదు రావడంతో సోదాలు చేసేందుకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆయన నివాసంలో భారీగా నగదు ఉందని అందుకే తని ఖీ చేయడానికి వచ్చామని పోలీసులు చెబుతుండగా.. వారిని మధుయాష్కీ అడ్డుకున్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారని మధుయాష్కీ పోలీసులను నిలదీశారు. సోదాల పేరుతో భయాందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

## వ్యాధులకు ముందే చెక్ పెట్టే బయోబ్యాంక్!

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 15)



మానవ కణజాల నమూనాల సంరక్షణ, విశ్లేషణ కోసం అంతర్జాతీయ ప్రమా ణాలతో కూడిన అత్యాధునిక బయో బ్యాంక్‌ను ఏఐజీ హాస్పిటల్స్ ఏర్పాటు చేసిం ది. 3 లక్షలకుపైగా జీవ నమూనాలను 15 ఏళ్లకుపైగా నిల్వ చేసేందుకు వీలుగా ఈ బయోబ్యాంక్ లో మైనస్ 80 డిగ్రీల ఫ్రీజర్లు పదిహేను, మైనస్ 20 డిగ్రీల ఫ్రీజర్లు ఐదు, మైనస్ 160 డిగ్రీలతో కూ డిన మూడు లిక్విడ్ నైట్రోజన్ ట్యాంకులు ఉన్నాయి. ఈ తరహా నిల్వ కేంద్రం ఏర్పాటు దక్షిణాది లోనే మొదటిదిగా పేర్కొంటున్నారు. అమెరికాకు చెందిన ప్రముఖ జీవ శాస్త్రవేత్త డాక్టర్ లెరోయ్ హుడ్ ఈ బయోబ్యాంక్‌ను హైదరా బాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్స్‌లో ప్రారంభించారు. ఈ బయో బ్యాంక్ అర్థవం తమైన పరిశోధనలకు, వ్యాధుల నివారణకు వీలు కల్పిస్తుందని.. అంతిమంగా అత్యాధు నిక వైద్య విధానాల అభివృద్ధికి దోహదప డుతుందని హుడ్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ (ఏఐ) సిస్టమ్స్, బిగ్ డేటా టూల్స్, మెషీన్ లెర్నింగ్ అల్గా రిథమ్‌ల మేళవింపుతో ఈ బయో బ్యాంక్ పనిచేస్తుం దన్నారు. కేన్సర్, డయాబెటిస్, హార్ట్ ఫెయి ల్యూర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల లక్ష ణాలు బయటపడక ముందే కచ్చితంగా అంచనా వేయగల సామర్థ్యాన్ని సంతరించుకొనే క్రమంలో బయోబ్యాంక్ ఏర్పాటును మేలిమ లుపుగా లెరోయ్ హుడ్ అభివర్ణించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ బయాలజీ ప్రెసిడెంట్, కో ఫౌండర్ అయిన హుడ్... హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్టుకు మార్గం సుగమం చేసిన ఆటోమేటెడ్ జీన్ సీక్వెన్స ర్‌ను గతంలో కనుగొన్నారు. ఇదిలావుంటే, వైద్య పరిజ్ఞానాన్ని, ఆరోగ్య సంరక్షణలో పురోగతిని పెంపొందించే దిశగా బయో బ్యాంక్ ఓ మైలురాయి కాగలదని ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పరిశోధకులు, వైద్యులు, శాస్త్రవేత్తలకు కీలక వనరుగా ఇది ఉపయో గపడుతుందని చెప్పారు. తమ బయో బ్యాంక్‌కు 3 లక్షల కంటే ఎక్కువ నమూ నాలను నిల్వ చేయగల సామర్థ్యం ఉందని వివరించారు.

## ఎర్ర చందనం సాగు ఇక చట్టబద్ధం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్/న్యూఢిల్లీ-నవంబర్ 15:

అంతర్జాతీయ మార్కెట్లో ఎర్రచందనానికి ఉన్న డిమాండ్ ఎంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదనుకుంట. అత్యంత విలువైన ఎర్రచందనం సాగు చేయడం ఇప్పటి వరకు చట్టవిరుద్ధం ఎందుకంటే నిషేదిత జాబితాలో ఉండటమే కారణం. అయితే ఎర్రచం దనం సాగు, ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు తొలగించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ప్రకటన చేశారు. ప్రభుత్వం ఎర్రచందనం సాగును సంక్లిష్ట వాణిజ్య పక్రియ నుంచి తొలగించినట్లు చెప్పారు. సాగు చేసి, ఎగుమతి చేసుకోవచ్చని..అంతేగాకుండా సాగుకు ప్రోత్సహాలు కూడా ఇస్తామని తెలిపారు. ఇటీవల స్విట్జర్లాండ్ లోని జెనీవాలో జరిగిన కన్వెన్షన్ ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఎర్రచందనం ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమలోని శేషాచలం అడవి ప్రాంతంలో దొరుకుతుంది. చిత్తూరు,నెల్లూరు,కడప ,కర్నూలు జిల్లాలోని శేషా చలం, వెలుగొండ, పాలకొండ, నల్లమల అడవులు తూర్పుకనుమల్లో వరకు విస్తరించి ఉన్నాయి.

# ఇంజనీరింగ్ విద్యార్థుల ఎన్నికల ప్రచారం

- పలు పార్టీలకు ప్రచారం నిర్వహిస్తున్న విద్యార్థులు
- 10 నుంచి 20 మందితో కూడిన బృందాలు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 15)



గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలకు చెందిన కొందరు నేతలు హైదరాబాద్ శివారులోని కొన్ని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల విద్యా ర్థులతో ప్రచారం చేయించుకుంటున్నారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఎల్బీన గర్, మహేశ్వరం, మల్కాజిగిరి నియోజకవర్గాల ప్రధాన పార్టీల అభ్యర్థులకు మద్దతుగా ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రచా రం నిర్వహిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన ప్రాంతాలకు వీరిని పంపుతు న్నారు. 10 నుంచి 20 మంది విద్యార్థులున్న బృందాలకు ప్రత్యేక ప్యాకేజీలను ఇస్తున్నారు. రోజుకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు చెల్లిస్తున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ప్రచారం చేయిస్తున్నారు. అలా యువతీ యువకులు, ఇంజినీరింగ్ చదువుకుంటున్న విద్యార్థులు ఓట్లు వేస్తారన్న భావనతో ఉన్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల తరపున ప్రచారానికి వెళ్తున్న విద్యార్థుల బృందాలు ఎక్కువగా మధ్య తరగతి వాసులు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, విద్యాసంస్థల పరిసర ప్రాంతాలను ఎంపిక చేసుకుంటున్నాయి. ఆయా ప్రాంతాల్లో వారి స్నేహితులు, అదే కళాశాలలో చదువు కుంటున్న వి ద్యార్థుల ఇళ్లు, అపార్ట్‌మెంట్లకు వెళ్తున్నారు. భారీస్థాయిలో జెండాలు, ప్లకార్డులు, అభ్యర్థి పార్టీల కరపత్రాలు తీసుకెళ్లకుండా కొన్నింటిని మాత్రమే అక్కడికి తీసుకెళ్తున్నారు. తమ అభ్యర్థికే కచ్చి తంగా మద్దతు ఇచ్చి ఓట్లు వేయాలంటూ అభ్యర్థిస్తున్నారు.ప్రచారం కోసం వెళ్లిన ప్రాంతాల్లో అక్కడి సమస్యలను ప్రస్తావించి ఇవి పరిష్కారం అవ్వాలంటే తాము ప్రచారం చేస్తున్న అభ్యర్థికి ఓటేస్తే 2, 3 నెలల్లో పరిష్కా రమవుతాయని చెబుతున్నారు.రోడ్లు, విద్యుత్తు, ప్రజారవాణా అంశాలను ప్రస్తావించి మరింత మెరుగైన విధంగా సౌకర్యాలు కల్పిం చేలా ఎమ్మెల్యే అభ్యర్థికి మీ తరపున వివరిస్తామని, సాధ్యమైనంత వేగంగా పనులు పూర్తవుతాయ యని హా మీలిస్తున్నారు. అపార్ట్‌మెంట్లకు తాగు నీరు సరిగా రాకుంటే ఎమ్మెల్యే అభ్యర్థి దృష్టికి తీసు కెళ్లి ఆయన ఖర్చులతోనే పనులు చేయి స్తామంటూ వివరిస్తున్నారు. ఇక, విద్యార్థులు కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా ఓటర్ల మనోగతం, ఏయే ప్రాంతాల్లో ఎక్కువమంది ఓటర్లున్నారు.. అభ్య ర్థులకు ఎంత అనుకూలం.. తదితర అంశాలనూ విశ్లేషించి నివేదికలు తయా రు చేసి నేతలకు ఇస్తు న్నారు. మేడ్చల్ జిల్లాల్లో 2 నియోజకవర్గాల ప్రధాన పార్టీ అభ్యర్థులు.. ప్రచారానికి 2 వేల మంది ఇంజినీరింగ్ విద్యా ర్థులను వినియోగించుకుంటున్నారు. 5 పోలింగ్ కేంద్రాలకు ఒక విద్యార్థుల బృందాన్ని నియ మించారు. సాయంత్రం నుంచి రాత్రి వరకూ ఆ బృందం ఓటర్ల వద్దకు వెళ్తున్నారు.

## ప్రేమ పెళ్లికి ఒప్పుకోలేదని పురుగుల మందు తాగిన ప్రేమికులు...ప్రియుడు మృతి

(నేటి ఫోకస్ న్యూస్-ములుగు, నవంబర్15)

జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పెద్దలు ప్రేమ పెళ్లికి ఒప్పుకోలేదని ప్రేమికులు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ప్రియుడు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన ఏటూరు నాగారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన బెజ్జంగి రాజేశ్(24) అనే యువకుడు మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ఓ యువతి రెండేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. వీరి వివాహానికి పెద్దలు నిరాకరించడంతో మనస్తాపానికి గురై మంగళవారం పురుగుల మందు తాగారు. ఈ విషయాన్ని వీడియో కాల్ ద్వారా తల్లిదండ్రులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని దవాఖానకు తరలించారు. కాగా, రాజేశ్ వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. రాజేశ్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## నాకు పదవులు అవసరం లేదు

- జిల్లా అభివృద్ధి కోసమే బరిలో ఉన్నా..
- ఆత్మీయ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల

నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-నవంబర్15:

ఖమ్మం జిల్లా ఎస్ఆర్ కన్వెన్షన్ లో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆత్మీయ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. నాకు రాజకీయ జన్మ ఇచ్చిన పూజ్యులు ఎన్టీఆర్ అని, రాష్ట్ర విభజనతో ప్రాంతీయ పార్టీలకు రాష్ట్రంలో అవమానాలు ఎదురైనా తెలుగుదేశంలోనే ఉన్నానన్నారు. మార్చి 29న దేవుడు ఎన్టీఆర్ పెట్టిన ముహూర్తం ఆ దేవుడు కూడా మార్చలేదని, గోదావరి జలాల తో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయాలనేది నా ఆశయమన్నారు. చిన్న వయస్సులో ఎన్టీఆర్ అవకాశం ఇచ్చారని, నా రాజకీయ లక్ష్యం పూజ్యులు ఎన్టీఆర్ బాటలో రైతాంగం కోసం పనిచేయడమన్నారు తుమ్మల. అంతేకాకుండా.. 'నాకు పదవులు అవసరం లేదు. జిల్లా అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా బరిలో ఉన్నా. భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ నన్ను అక్కున చేర్చుకుంది. ఖమ్మం గెలుపు తెలంగాణ గెలుపు. నేను కష్టపడ్డ పార్టీ నన్ను ఓడించిందంటే ఆ పార్టీలో ఉండకూడదు అని వచ్చా. ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుంది. ఖమ్మం లో కాంగ్రెస్ గెలుపు తెలంగాణ రాజకీయాల్లో మలుపు. తెలుగుదేశం పార్టీ నాకు మద్దతు గా నిలిచిందంటే ముప్పై ఏళ్ల కష్టం కు గౌరవం దక్కింది. ఖమ్మం జిల్లా రాజకీయాలను మలుపు తిప్పే ఎన్నికలు ఇవి. రాష్ట్రం అంతా వదిలి ఖమ్మం పాలేరు లో ఓడించాలని బి.ఆర్.ఎస్ ప్రయత్నం చేస్తుంది. అది మీ తరం కాదు. ఈ ఎన్నికలు%ా%అహంకారానికి ఆత్మ గౌరవం కు మధ్య జరుగుతున్న ఎన్నికలు. సన్నాసుల్లా బతికే జాతి కాదు తల ఎత్తుకుని బతికే జాతి మనది. నా గెలుపు కోసం మద్దతుగా నిలిచిన తెలుగుదేశం శ్రేణులకు ధన్యవాదాలు.' అని తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

# సంక్రాంతి బరిలో పలు సినిమాలు

## రెడీ అవుతున్న 'నా సామిరంగ'




**సంక్రాంతికి సినిమాల** తాకిడి ఎక్కువ కావడంతో అసలు కొన్ని సినిమాలు నిజంగానే ఆ సమయానికి విడుదల అవుతాయా లేదా అనే అనుమానాలు ఎక్కువగానే వస్తున్నాయి. ఇక కొన్ని సినిమాల షూటింగ్స్ అయితే ఇంకా పూర్తి కాలేదు. ఆ పనులు కూడా సంక్రాంతి లోపు ఫినిష్ అవుతాయా లేదా అనే క్లారిటీ కూడా లేదు. సంక్రాంతి సీజన్ ను వదులు కోవడానికి మేకర్స్ వెనుకడుగు వేయడం లేదు. సంక్రాంతి సినిమాలలో ముందుగా షూటింగ్ ఫినిష్ చేసుకున్న సినిమాలలో సైంధవ్, ఈగల్, హనుమాన్ ఉన్నాయి. ఈ మూడు సినిమాలు అసలు పోటీ నుంచి తప్పుకోవడానికి ఏ మాత్రం ఇష్ట పడడం లేదు. ఇక గుంటూరు కారం, ఫ్యామిలీ స్టార్ సినిమాలు షూటింగ్ బ్యాలెన్ ఎక్కువగానే ఉంది. గుంటూరు కారం అయితే డిసెంబర్ సెకండ్ వీక్ నాటికి షూటింగ్ పూర్తి చేసుకునే విధంగా త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నాడు. ఇక వేగంగా షూటింగ్ ఫినిష్ చేసుకుంటున్న సినిమాలలో నాగార్జున నా సామి రంగ మొదటి స్థానంలో ఉందని చెప్పవచ్చు. ఈ సినిమా సంక్రాంతిని టార్గెట్ గా పెట్టుకొని రిలీజ్ అవుతోంది. నాగార్జున సంక్రాంతి టైమ్ లో సోగ్గాడే చిన్న నాయన, బంగార్రాజు లాంటి సక్సెస్ లను అందుకున్నాడు. బిన్నీ దర్శకత్వంలో రూపొందుతున్న నా సామి రంగ పూర్తిగా మాస్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రానుంది. ఇక జనవరి 12న ఈ సినిమాను విడుదల చేయాలని అనుకుంటున్నారు. ఇక డిసెంబర్ అయిదుకు నాలుగు పాటలు మినహా మిగిలిన సినిమా అంతా పూర్తి అయ్యే విధంగా దర్శకుడు ఎ÷-లాన్ చేసుకుంటున్నాడు. ఈమధ్య కాలంలో ఏ సినిమా షూటింగ్ కూడా ఈ స్పీడ్ లో కొనసాగ లేదని చెప్పవచ్చు. ఇక సంక్రాంతి ఫెస్టివల్ లో ఈ సినిమాకు మాస్ కంటెంట్ తో పోటీగా కేవలం గుంటూరు కారం మాత్రమే ఉంది. మిగతా సినిమాల కంటెంట్ కాస్త భిన్నంగా ఉన్నాయి. ఇక నా సామి రంగ తప్పకుండా సంక్రాంతి టైమ్ లో క్లిక్ అవుతుందని మేకర్స్ నమ్ముతున్నారు.

## సుమంత్ 'మహేంద్రగిరి వారాహి'

రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రానికి టైటిల్ ఖరారు చేశారు. రాజశ్యామలా అమ్మవారి నిత్య ఉపాసకులు, విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి సమక్షంలో ఈ చిత్రానికి 'మహేంద్రగిరి వారాహి'అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారు. ఈ మేరకు చిత్ర బృందం విశాఖ శారదాపీఠాన్ని సందర్శించింది. హీరో సుమంత్ , హీరోయిన్ మీనాక్షి, చిత్ర దర్శకుడు జాగర్లపూడి సంతోష్.. నిర్మాతలు కాలిపు మధు, ఎం సుబ్బారెడ్డి తదితరులు రాజశ్యామల అమ్మవారి ఆలయంలో పూజలు చేసి, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిశారు. రాజశ్యామల అమ్మవారితో వారాహి అమ్మవారికి ఉన్న అనుబంధం గురించి చిత్ర బృందం స్వాత్మానందేంద్ర స్వామిని అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు జాగర్లపూడి సంతోష్ మాట్లాడుతూ.. మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమాను రూపొందిస్తున్నాం. మహేంద్రగిరి వారాహి చిత్రానికి స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకోవడానికి చిత్రబృందం కలిసి వచ్చాం. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిత్ర నిర్మాణం జరుగుతోంది.. రాజశ్యామల అమ్మవారు కొలువుదీరిన ఆలయం విశాఖ శారదాపీఠంలోనే ఉన్నందున అమ్మవారి అనుగ్రహం కోసం ఇక్కడకు వచ్చాం. ఈ ఏడాది జూన్ నెలలో షూటింగ్ ప్రారంభించాం, త్వరలో చిత్ర నిర్మాణం పూర్తవుతుంది. 'మహేంద్రగిరి వారాహి' చిత్ర ఇతివృత్తాన్ని స్వరూపానందేంద్ర స్వామికి వివరించి ఆశీస్సులుఅందుకున్నామని అన్నారు.




# యానిమల్ ప్రమోషన్స్‌లో రణ్‌బీర్..

## బాలయ్యతో అన్‌స్టాపబుల్ ఎపిసోడ్

**బాలీవుడ్ స్టార్ హీరో** రణ్‌బీర్‌కపూర్ ప్రస్తుతం యానిమల్ సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్ ఫేం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో హిందీతోపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. తాజాగా రణ్‌బీర్ కపూర్, రష్మిక మందన్నా, సందీప్ రెడ్డి టీం అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే షోలో సందడి చేసింది. బాలకృష్ణతో హీరో హీరోయిన్లు ఇద్దరూ కలిసి డ్యాన్స్ కూడా చేశారు. రణ్‌బీర్ కపూర్ ఎంట్రీలోనే ఫ్లూటు జింక ముందు ఊదు, సింహం ముందు కాదు.. డైలాగ్ చెప్పగా సెట్స్ అంతా ప్రశంసలతో ముంచెత్తిందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు రణ్‌బీర్‌కపూర్ తాత రాజ్‌కపూర్, తన తండ్రి ఎన్టీఆర్ గతంలో ఎలాంటి అను బంధం కొనసాగించేవారో కూడా చెప్పాడట బాలకృష్ణ. ఈ స్పెషల్ ఎపిసోడ్ ఎప్పుడనే దానిపై ఆహా త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది. ఆహాలో స్ట్రీమింగ్ కాబోయే ఈ స్పెషల్ ఎపిసోడ్‌ను చాలా వినోదాత్మకంగా డిజైన్ చేసినట్టు ఇప్పటివరకు నెట్టింట వైరల్ అవుతున్న స్టిల్స్ చెబుతున్నాయి.




యానిమల్ చిత్రంలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పవర్ ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామా, బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్‌తో సూపర్ థ్రిల్ అందించేలా యానిమల్ ఉండబోతుందని ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ చెబుతున్నాయి. యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన నాన్న నువ్ నా ప్రాణం లిరికల్ సాంగ్‌తోపాటు మిగిలిన రెండు పాటలకు మంచి స్పందన వస్తోంది. తండ్రీకొడుకులైన అనిల్ కపూర్-రణ్‌బీర్ కపూర్ మధ్య వచ్చే సన్నివేశాలతోఎమోషనల్ టచ్‌తో సాగుతున్న ఈ పాట అందరినీ భావోద్వేగానికి గురి చేస్తుందని విజువల్స్ చెబుతున్నాయి.



# వెబ్‌సీరిస్ ధూతలో చైతూ..

## ◆ ప్రమోషన్ కార్యక్రమాలతో బిజీ..

**అక్కినేని నాగేశ్వరరావు** మనవడిగా.. నాగార్జున కొడుకుగా నట వారసత్వాన్ని సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తున్నాడు నాగ చైతన్య. సినిమా సినిమాకు కొత్తదనంతో కూడిన కథలను ఎంచుకుంటూ యాక్టర్‌గా తనను తాను మరింత నిరూపించుకునేందుకు ఎప్పుడూ సిద్దంగా ఉండే హీరోల్లో టాప్‌లో ఉంటాడు చైతూ.. ప్రస్తుతం నాగచైతన్య చందూమొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాతో బిజీగా ఉన్నాడు. తాజాగా నాగచైతన్య నుంచి రెండు అప్‌డేట్స్ ఇప్పుడు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. అవేంటంటే విక్రమ్ కే.కుమార్ దర్శకత్వంలో నటించిన వెబ్ ప్రాజెక్టు ధూత. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ధూత తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అమెజాన్ ప్రైమ్‌లో డిసెంబర్ 1న స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీ అయిపోయాడు చైతూ. ప్రమోషన్స్‌లో భాగంగా నాగచైతన్య ముంబైలో ల్యాండ్ అయ్యాడు. ఇవాళ ముంబైలో జరుగబోయే ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ సెమ్గీ÷నైల్ మ్యాచ్‌లో సందడి చేయనున్నాడు చైతూ. స్టార్ స్పోర్ట్స్ తెలుగులో కలుద్దాం.. అంటూ ఓ వీడియోను షేర్ చేశాడు నాగచైతన్య . ముంబై ఎయిర్‌పోర్టులో నుంచి వస్తున్న విజువల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్‌లో పార్వతి తిరువొత్తు, ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. ఫిషర్‌మెన్ స్టోరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఔఅ23ని పాపులర్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై తెరకెక్కిస్తోంది.